# విజయవంతంగా "ఒలంపిక్ డే" రన్

- డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో ఒలంపిక్ రన్ - పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని, కలెక్టర్



2 లో ...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
మంగళవారం | 24 | జూన్ | 2025 ◆ పేజీలు : 6

# అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం: ఎమ్మెల్యే

**ఇల్లందు, జూన్ 23, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలతో కొలువుదీరిన ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేయడమే నిరంతరం పనిచేస్తుందని, అభివృద్దే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని బొజ్జాయిగూడెం, సుదిమళ్ళ, బాలాజీ నగర్, సుభాష్ నగర్, రాఘబోయిన గూడెం గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలో జరగనున్న

మిగతా 2 లో...





# ప్రభుత్వ పథకాలు కింది స్థాయి వరకు అందాలి

- మారుమూల పల్లెలకు సైతం ఆర్టీసీ బస్సు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నాం... ఎమ్మెల్యే జారే
- కావడి గుండ్ల గ్రామ బస్సు ప్రారంభించిన అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

**అశ్వారావుపేట, జూన్ 23, ప్రజాజ్యోతి:** ప్రభుత్వం అందిస్తున్న పథకాలు కిందిస్థాయి వరకు అందినప్పుడే ఆ పాలన బాగుంటుందని అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. సోమవారం కావడి గుండ్ల గ్రామానికి అశ్వారావుపేట బస్ స్టేషన్ నుండి బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆది నారాయణ టికెట్ కొనుక్కొని, స్థానిక ప్రజాప్రతినిధులు మీడియా మిత్రులతో కలిసి కావడిగుండ్ల వరకు బస్సులోనే ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రవాణా, బీసీసంక్షేమశాఖ మంత్రి

మిగతా 2 లో...

## రైతు సదస్సు వీక్షించడానికి

# అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 23, ప్రజా జ్యోతి :** రైతు భరోసాలో భాగంగా రాష్ట్రంలోని వ్యవసాయ యోగ్యమైన అన్ని భూములకు రైతు భరోసా 9000 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా ప్రభుత్వం సచివాలయం వద్ద నిర్వహించే రైతు సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని కావున ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని రైతు వేదికల నుండి రైతులు ప్రత్యక్షంగా వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు , ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న 58 రైతువేదికలలో రైతు సదస్సులు ప్రత్యక్షంగా వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మంగళవారం అన్ని రైతు వేదికలను

మిగతా 2 లో...



## గిరిజనుల సమస్యల పరిష్కారానికి

# అధికారులు కృషిచేయాలి

- గిరిజన దర్బార్ లో ఐటీడీఏ పీవో రాహుల్

**భద్రాచలం, జూన్ 23(ప్రజాజ్యోతి ):** గిరిజన దర్బార్ లో సమస్యలు పరిష్కరించుకోవడానికి అర్జీలు పెట్టుకునే గిరిజనుల సమస్యల పరిష్కారానికి ఐటీడీఏ యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో

మిగతా 2 లో...

## విజయవంతంగా "ఒలంపిక్ డే" రన్

**కొత్తగూడెం, జూన్ 23, (ప్రజాజ్యోతి):** ఒలంపిక్ డే రన్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డివైఎస్ఓ పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో ఒలంపిక్ డే రన్ స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ఈ ఒలంపిక్ డే రన్ కు ముఖ్య అతిథులుగా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ పాటిల్, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, టీపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ సీతారాములు పాల్గొని ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ఒలంపిక్ డే రన్ ను ప్రారంభించారు. ఒలంపిక్ రన్ రైల్వే స్టేషన్ దగ్గర ప్రారంభమై బస్టాండ్ అమరవీరుల స్థూపం వద్దనుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ప్రకాశం స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ.. ఈ ఒలంపిక్ డే రన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేస్తూ, క్రీడలు నిత్యం ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, శారీర దారుఢ్యంతో పాటు, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని అన్నారు. అలాగే క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో నిలిచి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. ఈ ఒక్క రన్ లో ఉత్సాహంగా పలు క్రీడా సంఘాల కార్యదర్శులు, పీఈటీ, పీడీలు కోచ్ లు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు కింది స్థాయి వరకు అందాలి





(మొదటి పేజీ తరువాయి...)

పొన్నం ప్రభాకర్ అడిగిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మారుమూల పల్లెలకు సైతం ఆర్టీసీ బస్సు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని, ప్రజలు కూడా ప్రభుత్వం అందిస్తున్న బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్ మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగళ్ళపు చెన్నకేశవరావు, జేష్ట సత్యనారాయణ చౌదరి,జూపల్లి ప్రమోద్, మిండా హరిబాబు, వేముల భారతి అల్లాడి రామారావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రైతు సదస్సు వీక్షించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

పండుగ వాతావరణం లో మామిడి తోరణాలు, రంగవల్లులతో అలంకరించాలని అధికారులను ఆదేశించారు. నాలుగు గంటలకే రైతు వేదిక వద్దకు రైతులు చేరుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆడియో ,వీడియోలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సరిచూసుకోవాలన్నారు. రైతు వేదికలకు విచ్చేసే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహిళా రైతులు కూడా పెద్ద ఎత్తున హాజరు అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు పంపాలని అధికారులకు సూచించారు. ప్రతి రైతు వేదికలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ , మండల స్థాయిలో ఎంత మంది రైతులకు ఎంత మొత్తంలో రైతు భరోసా జమ అయ్యాయో వివరాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రతి రైతు వేదిక వద్ద పెద్ద సంఖ్యలో రైతులు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు వేదికల వద్ద హాజరైన రైతుల వివరాలను నమోదు చేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు.

# అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



(మొదటి పేజీ తరువాయి...)

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల ఆశీర్వాదాలతో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో ఘనవిజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రాని అర్హులైన పేదలందరికి మరో మారు ఇవ్వడం జరుగుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా జీవనాన్ని కొనసాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పథకాలు కేవలం ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యాయని, ఏ ఒక్క పథకం కార్యరూపం దార్చలేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పిఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, మాజీ యంపిపిలు, మాజీ వైస్ ఎంపిపిలు చీమల నాగరత్నమ్మ, మోకాళ్ళ వెంకటమ్మ, మండల రాము, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ యంపిటిసి పూనెం సురేందర్, మాజీ సర్పంచులు కల్తి పద్మ, పాయం స్వాతి, చీమల వెంకటేశ్వర్లు, కునుసోత్ రాము, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు కాకటి భార్గవ్, శివ, తాటి భిక్షం, ప్రసన్న కుమార్ యాదవ్, ధనుంజయ్, అరెం కిరణ్, చెన్నూరి కృష్ణ, ఆళ్ల నాగేశ్వరరావు, గోగ్గేల రుద్రమదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషిచేయాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన గిరిజన దర్బార్ లో పీవో రాహుల్ గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించి మిగిలిన వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ సాధ్యమైనంత త్వరగా అర్హులైన గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేలా ప్రత్యేక చొరవ చూపాలని యూనిట్ అధికారులను ఆదేశించారు. గిరిజనులు పెట్టుకున్న అర్జీల్లో పోడు భూములు, వ్యక్తిగత, భూ సమస్యలు, గిరిజన గురుకులాల్లో ఇంటర్మీడియట్, ఐదవతరగతిలో సీట్లు ఇప్పించడం, గిరిజన వికాసం ద్వారాబోర్లు వేసుకోవడానికి అనుమతి, ట్రైకార్ ద్వారా బోరు, కరెంటు, మోటారు వేసుకోవడానికి అనుమతులు, వితంతు పెన్షన్లు, పోడు పట్టాల పేర్లు మార్పు, కిరాణాషాపులు, ఫ్యాన్సీ స్టోర్లు పెట్టుకునేందుకు రుణాలు, దీర్ఘకాలిక వ్యాధులు, ఉన్నత చదువుకు ఆర్థికసాయం తదితర వాటికి సంబంధించి అర్జీలు గిరిజనులు సమర్పించారు. గిరిజనులు సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్ రాజ్ , ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హరీష్, ఆర్సీవో గురుకులం అరుణకుమారి, ఎస్ఏసీ రవీంద్రనాథ్, ఏపీవో పవర్ వేణు, డీటీఆర్వోఎస్ఆర్ లక్ష్మినారాయణ, ఉద్యాన అధికారి ఉదయ్కుమార్, మేనేజర్ ఆదినారాయణ, హెచ్ఐవో లింగానాయక్, ఇతర విభాగాల సిబ్బంది మమత, జోగారావు, మణికుమార్లు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

- **మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ (మోటా) స్పెషల్ ఆఫీసర్ సుభాష్**

**భద్రాచలం ,జూన్ 23,ప్రజాజ్యోతి :** దట్టమైన అటవీ ప్రాంతాలలోని ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ న్యూఢిల్లీ (మోట) స్పెషల్ ఆఫీసర్ సుభాష్ అన్నారు. సోమవారం అశ్వరావుపేట మండలంలో ఐటీడీఏ ద్వారా జరుగుతున్న ధర్తీ ఆభాజ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులలో ఆయన పాల్గొని గిరిజనులకు కేంద్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై గిరిజనులకు వివరించారు. అశ్వరావుపేట మండలంలోని రెడ్డిగూడెం, తిరుమలకుంట, గోగులపూడి గ్రామంలో ఏర్పాటుచేసిన ధర్తీ ఆభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు మరియు గిరిజన రైతులు విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే మారుమూల ప్రాంతాలలో నివసించే గిరిజనులు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు పొందడానికి తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డులు అవసరమని, అందుకు ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన కార్యక్రమంలో వివిధ రకాల గుర్తింపు కార్డులు అందించడానికి అన్ని శాఖల అధికారులు మీ గ్రామాలలో సదస్సులు నిర్వహిస్తున్నందున గిరిజన కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని అన్నారు. కొండరేడ్ల గిరిజన గ్రామాలలో పి యం జన్మన్ పథకము ద్వారా ఆధార కార్డు, బ్యాంకు పాస్ బుక్కు, పి యం జనరల్, ఆయుష్మాన్ భారత్ కార్డు, పీఎం కిషన్, కే సి సి కార్డ్స్, రేషన్ కార్డ్స్, కులము సర్టిఫికెట్ల జారీతో పాటు వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన రైతుల కొరకు కరెంట్, బోరు, మోటార్లు మరియు నిరుద్యోగ కొండరెడ్ల యువతీ యువకులకు సబ్సిడీతో ఉపాధి పొందడానికి వివిధ పథకాలు అందిస్తున్నామని అలాగే కొండరెడ్ల గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, అలాగే కొండరెడ్ల గిరిజనులు అనారోగ్యానికి గురికాకుండా ప్రతి గ్రామములో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నందున ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్ష చేయించుకోవాలని, కొండ రెడ్ల విద్యార్థిని విద్యార్థులకు పై చదువులు చదవడానికి ఆర్థిక సహాయము అందిస్తున్నామని, వృత్యంతర శిక్షణలు తీసుకునే వారికి వారి గ్రామములోనే వివిధ హస్తకళల శిక్షణలు ఇప్పించి వారికి ఆర్థికంగా వెసులుబాటు కల్పించి మార్కెట్ సౌకర్యం కల్పిస్తున్నామని, జీవనోపాధి కొరకు అందరూ తప్పనిసరిగా మీకు ఇష్టమైన పథకాలను తీసుకొనితమ కుటుంబాలను పోషించుకోవాలని ఆయన అన్నారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని తప్పనిసరిగా గిరిజనులు విద్యార్థులు అందరినీ ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చేర్పించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ద్వారా గిరిజన గ్రామాలలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నవి లేనిది గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోగులపూడి గ్రామంలోని కొండరెడ్ల గిరిజనులు వెదురుతో తయారు చేసిన కళాఖండాలను వారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కర్, తాసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో ప్రవీణ్ రావు, ఎంఈఓ రవీందర్రావు, ఆర్ఐ పద్మావతి, డాక్టర్ మహేష్, మధులిక, ఐటీడీఏ డిఇ బాపనయ్య, ఏ ఈ ప్రసాద్, మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలి

- పల్లెపల్లెకు ఆర్టీసీ ప్రయాణ సేవలను విస్తరిస్తాం.
- పాల్వంచ-ఉల్వనూరు ఆర్టీసీ బస్సులు ప్రారంభించిన ఎమ్మెల్యే.
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ జనం.




**పాల్వంచ(రూరల్), జూన్ 23,ప్రజా జ్యోతి:** ప్రతి పల్లెకు ప్రజారవాణా ఆర్టీసీ ప్రయాణ సేవలను అందుబాటులోకి తీసుకువస్తాం అని కొత్తగూడెం శాసన సభసభ్యులు కూనంనేని సాంబశివ రావు స్పష్టం చేశారు.సోమవారం స్థానిక అంబేద్కర్ సెంటర్ వద్ద ఉల్వనూరు ప్రాంతానికి నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్ సర్వీసులును లాంఛనంగా ప్రారంభించనున్నారు. తొలుత జండా ఊపి బస్ సర్వీసును ప్రారంభించాక మొదటి టికెట్ కొని బస్ లో అధికారులు, మహిళలతో కలిసి ప్రయాణించారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రధాన రోడ్ల సమస్యను పరిష్కరించామని అతి త్వరలో అంతర్గత రోడ్లు పనులు కూడా పూర్తి చేస్తామని తెలిపారు.ప్రజా రవాణా ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని,ఆర్టీసీ బస్సులు సురక్షితంగా ప్రయాణించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె సుజాత,ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ దేవందర్ గౌడ్, సీపీఐ జిల్లా కార్యదర్శి స్కె సాబీర్ పాషా,రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, గుండాల నాగరాజు,డీ సుధాకర్,నాయకులు, మన్నెం వెంకన్న, నిమ్మల రాంబాబు,శనగారపు శ్రీనివాసరావు,వేములపల్లి శ్రీనివాస్,చెరుకూరి శేఖర్ బాబు, వైస్ గిరి,కొంగర అప్పారావు,ఎండీ గౌస్,స ఏ రెహమాన్,కరీం,లాసింగ్, రామాచారి,ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు బద్ది కిషోర్, పైడిపల్లి దుర్గా మహేష్, కొమిరాజు విజయ్,రాము, శాంతి వర్ధన్,ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఖాతాలను అన్ హోల్డ్ చేయండి సార్





**పాల్వంచ(రూరల్),జూన్ 23,ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతు భరోసా నిధులు విడుదల చేయగా,బ్యాంకు లో రైతు భరోసా నిధులు రైతుల ఖాతాను హోల్డ్ పెట్టగా,వాటిని హోల్డ్ నుంచి తీసి డబ్బులు ఇవ్వాలని యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా పాల్వంచ మేనేజర్ మెమోరాండం ఇవ్వడం జరిగింది.పాల్వంచ మండలంలోని అనేక మంది రైతుల ఎకౌంటు హోల్ లో ఉండగా వాటిని కూడా హోల్డ్ నుండి తీయాలని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.మేనేజర్ స్పందించి హోల్డ్ నుండి తీస్తాం అని హామీ ఇవ్వగా.ఈ కార్యక్రమం లో విద్యార్థి సేన రాష్ట్ర నాయకులు అంగోత్ నాగేష్,యువసేన జిల్లా అధ్యక్షులు బానోత్ భారత్ నాయక్,మండల పరమేష్,బి ఆర్ స్ నాయకులు కాంపెల్లి కనకేష్,మండల అధ్యక్షులు పూసల విశ్వనాధం, వెంకటనారాయణ, పాల్గొన్నారు.

## అధ్వానంగా పారిశుధ్యం

- మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలి
- మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

**అశ్వారావుపేట, జూన్ 23, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్యం అధ్వానంగా మారిందని అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా మారిన అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, సరైన ప్రణాళిక పనులు చేస్తున్నారన్నారు.పారిశుధ్యం పట్ల కనీస జాగ్రత్తలు తీసుకోవటం లేదని వర్షాకాలం సమీపించినందున ప్రజలకు అంటువ్యాధులు రాకుండా తక్షణమే సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, నియోజకవర్గ నాయకులు వగ్గేలా పూజ, మందపాటి రాజమోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, గుర్రాల చెరువు మాజీ సర్పంచ్ కలపాల దుర్గయ్య ,బజారయ్యా నక్క రాంబాబు ,అనుమాస చరణ్, తాళం సూరిబాబు, ఎండి ఆసిఫ్ ,తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీల్లో సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పంచాయతీల ఎదుట బీఆర్ఎస్ ధర్నా, అధికారులకు వినతిపత్రాలు



**బూర్గంపహాడ్, జూన్ 23(ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీల్లో నెలకొన్న ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయడంతో పాటు ఆరుగ్యారెంటీలు పూర్తిస్థాయిలో అమలుచేయాలని ఆయా పంచాయతీ కార్యాలయాల ఎదుట బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మండల నాయకులు ధర్నాలు నిర్వహించి అనంతరం కార్యదర్శులకు వినతిపత్రాలు సమర్పించారు. మండలంలోని 18 పంచాయతీల్లో కార్యదర్శులకు వినతిపత్రాలు ఇచ్చి సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీను, నాయకులు తిరుపతి ఏసోబు, సోము లక్ష్మిచైతన్యరెడ్డి, భూక్యా కృష్ణ, బెజ్జంకి కనకాచారి, బానోతు శ్రీను, గుల్మహ్మద్, బిట్రా సాయిబాబా, పంగి సురేష్, కోడిరెక్కల రంజిత్, కర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గంపహాడ్ డిప్యూటీ తహశీల్దార్ గా రషీద్ బాధ్యతల స్వీకరణ



**బూర్గంపహాడ్, జూన్ 23 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ డిప్యూటీ తహశీల్దార్ గా రషీద్ సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తహశీల్దార్ రాంనరేష్ భద్రాచలం ఐటీడీఏ ఆర్వోఎస్ఆర్ డీటీగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో కలెక్టరేట్లో సూపరింటెండెంట్గా పనిచేస్తున్న ఎస్.రషీద్ను ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్గా నియమించడంతో పదవీ బాధ్యతలు చేపట్టారు. నూతన డీటీని కార్యాలయ ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## సుకోత్ సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ




**బూర్గంపహాడ్, జూన్ 23 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సారపాక రిక్షా కాలనీలో సుకోత్ సేవా సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు స్టేషనరీని సోమవారం అందజేశారు. స్టేషనరీలో కంపాక్స్, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, వాటర్ బాటిళ్లతో పాటు టూత్పేస్ట్, ఆయిల్ తదితర సామాగ్రిని 35 మంది పిల్లలకు అందజేశారు. చదువు పట్ల క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉండాలని, మంచిగా చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని సేవాసంఘం బాధ్యులు వేణుకుమార్, శ్రావణ్కుమార్, గీతాంజలి అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాసంఘం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ సమస్యల పరిష్కారానికి బీఆర్ ఎస్ పార్టీ డిమాండ్

- బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు రేగళ్ల పెద్ద తండాలో ధర్నా
- పంచాయతీ సెక్రటరీకి వినతిపత్రం సమర్పణ



**లక్ష్మీదేవిపల్లి , 23 జూన్, (ప్రజాజ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేర కు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల పెద్ద తండా గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారాన్ని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా, పార్టీ నాయకులు పలు కీలక డి మాండ్లతో కూడిన వినతిపత్రం పంచాయతీ సెక్రటరీ కి అందజేశారు. వాటిలో ముఖ్యంగా: అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి సైడ్ కాలువలలో చెత్త, పిచ్చి మొక్కలు తొలగించి పారిశుధ్యం కల్పించాలి పంచాయతీలో బ్లీచింగ్ పౌడర్, శానిటేషన్, దోమల నివారణ చర్యలు తక్షణ మే చేపట్టాలి ఇంటింటికీ చెత్తను ప్రతిరోజు సేకరించి డంపింగ్ యార్డుకు తరలించాలి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన గ్రామపంచాయతీలలో స్పెషల్ ఆఫీసర్లు నియమించాలి ఈ సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్ పార్టీ మండల కార్యదర్శి లావుడ్య పూర్ణ, నాయకులు భూక్యా సాగర్, లావుడ్య శ్రీహరి, నువ్వునాతో రమేష్, అరుణ్, గూగులోత్ వీరన్న మరియు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**టేకులపల్లి,జూన్ 23, ప్రజా జ్యోతి:** మండలంలోని కోయగూడెం సబ్స్టేషన్ నుంచి సరఫరా అవుతున్న 11 కె.వి కిష్టారం ఫీడర్ ఉదయం:09:00 గం' నుండి మధ్యాహ్నం 01:00 వరకు అంతరాయం కలుగును అని ఏ ఈ బుజ్జి కన్నయ్య తెలిపారు.అత్యావసర టవర్ లైన్స్ పనుల నిమిత్తం మరమ్మతులు జరుగుతున్నాయి.కావున వినియోగదారులు రైతులు సహకరించగలరు అని బొమ్మనపల్లి ఏఈ బుజ్జి కన్నయ్య కోరారు.

## త్రివేణి పాఠశాలల 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ







**లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :**లక్ష్మీదేవిపల్లిలోని త్రివేణి పాఠశాల ప్రాంగణంలో 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల సలహాదారుడు గొల్లపూడి ప్రకాష్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.గడిచిన 31 సంవత్సరాల్లో త్రివేణి పాఠశాలలు సాధించిన విజయాలను తిలకిస్తూ, "విజయ పరంపర" పుస్తకాన్ని నలుగురు డైరెక్టర్ల సమక్షంలో ఆవిష్కరించారు. త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, “ఈ విజయం తరతరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నదే మా లక్ష్యం. భవిష్యత్‌లో మరింత ఉత్తమ ఫలితాలతో పాఠశాలలను రాష్ట్ర స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిలబెట్టే దిశగా కృషి చేస్తాం” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో త్రివేణి–కృష్ణవేణి డైరెక్టర్లు జి. జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, వై. వెంకటేశ్వరరావు, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, చీకటి అప్పారావు, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపల్స్ సౌజన్య తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యా యులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ వేడుకలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ శ్యాంప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి





**లక్ష్మీదేవిపల్లి, జూన్ 23 ప్రజాజ్యోతి :**జమ్మూ కాశ్మీర్‌కి ప్రత్యేక హోదా కల్పించిన 370 ఆర్టికల్‌ను వ్యతిరేకిస్తూ దేశ ఐక్యత కోసం పోరాడి ప్రాణాలు అర్పించిన మహానాయకుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదానం దినాన్ని బీజేపీ ఘనంగా నిర్వహించింది.ఈ కార్యక్రమం సీతారాంపురం గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి పాల్గొని శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ,భారతదేశాన్ని విభజించే ప్రయత్నానికి శ్యాంప్రసాద్ ముఖర్జీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఆయన చేసిన త్యాగమే దేశ ఐక్యతకు బలమైనది నాటి ఆయన కలను నేటి ప్రధాని నరేంద్ర మోడీ 370 ఆర్టికల్ ను రద్దు చేయడం ద్వారా సహకారం చేశారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కో–కన్వీనర్ జల్లారపు శ్రీనివాసరావు, శక్తి కేంద్ర ఇంచార్జ్ మాలోత్ మహాలక్ష్మి, వినోద్ కుమార్, దినేష్, లక్ష్మణ్, లక్ష్మి, హేమీ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలను వెంటనే పరిష్కరించాలి





**ఇల్లందు, జూన్ 23, ప్రజాజ్యోతి:** మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడు దిండిగాల రాజేందర్ లు డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లందు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీ పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందన్నారు. నాడు బిఆర్ఎస్ పాలనలో కళకళలాడిందని, నేడు కాంగ్రెస్ పాలనలో వెళవేళ బోతుందని విమర్శించారు. నేడు మున్సిపాలిటీలో కనీసం వీధి దీపాలు వెలగకుండా, వార్డులలో పారిశుద్ధ్య సమస్యలను పట్టించుకోకుండా ప్రజారోగ్యాన్ని పట్టించుకోకుండా మున్సిపాలిటీని భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వార్డులలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజారోగ్యం దెబ్బతినే పరిస్థితి ఉందని ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోరా అని ప్రశ్నించారు. ఆనాటి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వ పాలనలో మున్సిపల్ అధికారులతో రివ్యూ మీటింగ్ లు నిర్వహించే ఎప్పటికప్పుడు సమస్యలను సమీక్షించడం జరిగిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో నిధులు మంజూరు అయ్యి టెండర్లు పిలిచిన పనులను వదిలిపెట్టి కొత్త పనులకు ప్రపోజల్ పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ఆనాడు డిఎంఎఫ్టి నిధుల నుండి దాదాపు రూ. 20 కోట్ల నిధులతో ఇల్లందు పట్టణాన్ని సుందరీకరించామని అటువంటి పట్టణాన్ని నేడు అంధకారంలో నిలుపుతున్నారని విమర్శించారు. వార్డులలో ఆనాడు మా ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు నేటికీ విద్యుత్ దీపాలు అమర్చడం లేదని, కొన్నికొన్ని వార్డులలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. ఇల్లందుకు మంచినీటి వనరుగా ఉన్న ఇల్లందు మంచి నీటి చెరువుతోపాటు, మిషన్ భగీరథ నీళ్లను ప్రతి నియోజకవర్గానికి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అందించినప్పటికీ ఆ యొక్క నీటిని ప్రజలకు సరఫరా చేయలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విషయంలో కూడా నిజమైన అర్హులకు మేలు జరగకుండా వారికి అనుకూలంగా ఉన్న వారికే ఇండ్లను మంజూరు చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వార్డులలో నెలకొన్న పారిశుద్ధ్య, వీధి దీపాలు, మంచినీటి సమస్యను పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ మేనేజర్ అంకుశావలీ, ఎంపీడీవో దన్ సింగ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, తోట లలితా శారదా, సామల మాధవి, జేకే శ్రీనివాస్, సంద బిందు, చీమల సుజాత, పాబోలు స్వాతి, వాంకుడోత్ తార, టిబిజికెఎస్ సెంట్రల్ నాయకుడు ఎస్. రంగనాథ్, నాయకులు సిలివేరి సత్యనారాయణ, పరుచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సాతల హరికృష్ణ, కాసాని హరి ప్రసాద్ యాదవ్, రాచపల్లి శ్రీను, బరావత్ లాల్ సింగ్, నారపాక వసంతరావు, ఎలమందల వాసు, సామల రవితేజ, కడగంచి వీరస్వామి, సంద ప్రవీణ్, కావేటి రమేష్, పోబోలు మణి కిరణ్, వాంగుడోత్ లాలు, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, కడగళ్ల. నారాయణమ్మ, పింకీ లోదు, మదర్ బి, మౌనిక, రెహానా, వందన, లక్ష్మి, సుకన్య, గీత, ఊర్మిళ, విజయ, వంగ సునీల్, తోటకూర శ్రీకాంత్, సన రాజేష్, చాంద్ పాషా, సర్దార్, సయ్యద్ బాబా, మసూద్ రబ్, మునిగంటి శివ, రామ్ లాల్ పాసి, లలిత్ కుమార్ పాసి, సుందరగిరి శీను, వైకుంఠం, కిషన్ పాసి, వార రమేష్, పరికపెల్లి రవి, బొడ్డుపల్లి సతీష్, కొండూరు రవికాంత్, దుంపటి కృష్ణయ్య, గడ్డి శ్రీను, కుక్క రాము, సయ్యద్ బాబా, మీరజ్ బేగ్, బజారు సత్యనారాయణ, ఈదుల ముత్తయ్య, తుంగపల్లి మహేష్, మోటం శ్రీను, కమురుద్దీన్, గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు సకాలంలో చేపించే విధంగా చర్యలు చేపట్టాలి

- గ్రామపంచాయతీ కార్యదర్శులకు టిఆర్ఎస్ నాయకులు వినతి పత్రాలు అందజేత.



**టేకులపల్లి, జూన్ 23,ప్రజాజ్యోతి:**తెలంగాణ రాష్ట్ర పార్టీ టిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగ కాంతారావు , మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు టేకులపల్లి,బొమ్మనపల్లి, బోడు,గొల్లపల్లి, గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పనులు సకాలంలో చేపించే విధంగా చర్యలు చేపట్టాలి అని పంచాయతీ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి అందులో భాగంగా గ్రామపంచాయతీలో కూడా పారిశుద్ధ్యంగా,శుభ్రంగా ఉండాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ పేద ప్రజలకు అందించాలని డిమాండ్ చేస్తూ వినతపత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో టేకులపల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడ బాలు నా యక్, మహిళా అధ్యక్షురాలు అమెడ రేణుక, మండల నాయకులు భూక్యా లాలు నాయక్, నాగభూషణం, నాగేష్ ,బొమ్మనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నలమా స్ నరేందర్, బుర్రి వెంకటేశు, బండి రాంబాబు, లాకావత్ వంశీ, దొడ్ల శంకర్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు నునావత్ బాలాజీ నాయక్, నరేష్, బుర్రి జగదీష్, చలమల్ల నరేందర్, కక్కర్ల సురేష్ ,ఉప్పల శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇతర లోన్ల పేరుతో రైతు భరోసా నిలిపివేయొద్దు



**టేకులపల్లి, జూన్ 23,ప్రజాజ్యోతి:** రైతులు గతంలో రుణాలు తీసుకున్న బ్యాంక్లో పనిచేసిన ఆఫీసర్ల వలన రైతులు రెన్యువల్ చేసుకోలేకపోవడం వలన బ్యాంక్ అకౌంట్ లను బ్యాంకు వారు హోల్డ్ లో పెట్టారు. హోల్డ్ లో ఉన్న ఆ అకౌంట్లో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన రైతుల భరోసా డబ్బులను ఇవ్వకుండా ఆపివేస్తుందని అన్నారు. వెంటనే రైతులను రైతు భరోసా డబ్బులను అందజేయాలని బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేంద్రావు సోమవారం బొమ్మనపల్లిలో బ్యాంకర్లతో మాట్లాడారు.ఈ విషయంపై లక్కినేని సురేందర్ రావు మాట్లాడుతూ మండలంలోని గొల్లపల్లి పంచాయతీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో రైతులకు ప్రభుత్వం అందజేస్తు న్న రైతు భరోసాను ఆపకుండా ఇవ్వాలని, గతంలో బ్యాంక్లో పని చేసిన ఫీల్ట్ ఆఫీసర్ వలన రైతుల ఖాతాలు రెన్యువల్ అవ్వక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రస్తుతం రైతులకు వ్యవసాయనికి పెట్టుబడి సాయం అవసరమని బ్యాంకుల్లో రైతులకు జమైన రైతు భరోసాను ఎటువంటి కోర్రిలు పెట్టకుండా వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- అదనపు కలెక్టర్ వేణుగోపాల్

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్ 23, ప్రజా జ్యోతి:** ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తులు పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు......



## గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు.

★ పాల్వంచకు చెందిన మడిపల్లి నందిని తన భర్త అశోక్ తాను మూగా, చెవులు కూడా వినపడవు అని తాను పదో తరగతి వరకు చదువుకున్నానని, నిరుపేద అయిన తనకు సొంత ఇల్లు లేదని, కుటుంబ పోషణ కోసం ఏదైనా ప్రభుత్వ ఆఫీసులో చిన్నపాటి ఉద్యోగం కల్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పనా అధికారికి ఎండార్స్ చేశారు.

పాల్వంచ మండలం రంగాపురం గ్రామానికి చెందిన బానోతు ఉపేందర్ తమది నిరుపేద కుటుంబమని, తమ కుమారుడికి గురుకులంలో సీటు కోసం టీ జి సెట్ పరీక్ష రాయాలని తెలియదని తమకు దగ్గరలో ఉన్న భద్రాచలం బీసీ గురుకుల వసతి గృహంలో ఆరో తరగతి అడ్మిషన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా వెనుకబడిన తరగతుల అధికారికి ఎండార్స్ చేశారు.

★ బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుర్గాల వెంకటేశ్వర్లు లక్ష్మీపురం గ్రామంలో చిన్న తరహా పరిశ్రమలో సుమారు 1000 మంది కార్మికులు నివసిస్తున్నారని, వారి అవసరాలు తీర్చడం కోసం లక్ష్మీపురం గ్రామంలో సంత నిర్వహణకు పంచాయతీ వారు అనుమతి ఇచ్చారని, బూర్గంపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి , పోలీసు శాఖ పర్యవేక్షణ కొరకు దరఖాస్తు చేసిన సదరు పోలీసు శాఖ అధికారులు స్థల పరిశీలన చేయడం లేదని అనేకసార్లు లక్ష్మీపురం సంత అనుమతి కోసం పోలీసు శాఖ వారిని సంప్రదించటం జరిగిందని కావున సమస్యను పరిష్కరించి పోలీసు వారు స్థలం పరిశీలన జరిపి సంత పెట్టుకొనుటకు అనుమతించే విధంగా చర్యలు చేపట్టగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఓ ఎస్ డి కి ఎండార్స్ చేశారు.

★ అశ్వాపురం మండలం మొండికుంట గ్రామపంచాయతీ బి.జి కొత్తూరు గ్రామానికి చెందిన మర్రి కృష్ణారెడ్డి తన తండ్రి వెంకటరెడ్డి అశ్వాపురం మండలం నెల్లిపాక రెవిన్యూ గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 433/8 0-30కుంటలను బి.జి కొత్తూరు గ్రామం వాస్తవ్యులు అయినా మర్రి సోమిరెడ్డి తాతండ్రి నారాయణ రెడ్డి దగ్గర 17.07.2019 నా వి క్రయం పొంది సబ్ రిజిస్టర్ కార్యాలయం బూర్గంపాడు నందున తన పేరున రిజిస్ట్రేషన్ కాబడినదని కావున తన స్వాధీనంలో గల భూమికి రెవెన్యూ వారి నుండి తన పేరు న పట్టాదారు పాసుబుక్ మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం అశ్వాపురం తాసిల్దార్ కి ఎండార్స్ చేశారు.

★ కరకగూడెం మండలం తాటిగూడెం గ్రామపంచాయతీకి చెందిన జాడి సాంబలక్ష్మి తమకు మొదటి విడత లో ఇందిరమ్మ ఇల్లు మంజూరైనదని మా దగ్గర నుండి పంచాయతీ సెక్రటరీ ,ఏఈ వచ్చి ఫోటోలు , ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని ఇంటి స్థలం కూడా చూసుకొని వెళ్లారని అందరితో సమానంగా ఇల్లు వస్తుందని సెక్రటరీ చెప్పారని మళ్లీ సెక్రటరీ నీ అడగగా ఇందిరమ్మ కమిటీ వాళ్లు తీసేసారని చెప్పారు. గత సంవత్సరం తుఫాన్ సమయంలో మా పెంకుటిలో నుండి వరద సుమారు నాలుగు అడుగుల ఎత్తు నుండి వరద పోవడం వల్ల ఇల్లు గోడలు , ఇల్లు కుంగిపోయినదని తాసిల్దార్ , ఎంపీడీవో సందర్శించి మీ కు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూ రు చేయిస్తామని చెప్పారు. ఇందిరమ్మ కమిటీ వారు మా పేరును మంజూరైన ఇల్లును తొలగించారని విచారణ చేయించి తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని చేసిన దరఖా స్తును పరిశీలించి తగు చర్యల నిమి త్తం పిడి హౌసింగ్ అధికారికి ఎండా ర్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భద్రాచలం పంచాయతీలో సమస్యలు పరిష్కరించాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేతల ధర్నా, వినతి




**భద్రాచలం, జూన్ 23(ప్రజాజ్యోతి ):** భద్రాచలం పంచాయతీ పరిధిలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు, వీధిలైట్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, డ్రైనేజీ పూడికలు తీయాలని, ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద నాయకులు ధర్నా నిర్వహించి అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఈవో శ్రీనివాసరావుకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 18 నెలల పాలన గడిచినా ఇచ్చిన ఆరుగ్యారెంటీలు 420 హామీలు నేటివరకు అమలుకాలేదని, హామీలు అమలుచేసేంతవరకు బీఆర్ఎస్ పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రేపాక పూర్ణచందర్రావు, ప్రమోద్కుమార్, సీతామహాలక్ష్మి, అయినాల రామకృష్ణ, యువరాజు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు నిర్వహించిన ఎస్సై రాజేందర్

**టేకులపల్లి,జూన్23, ప్రజాజ్యోతి:** అక్రమ రవాణా, నేర నియంత్రణ లక్ష్యంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఎస్సై రాజేందర్ తెలిపారు.ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం రాత్రి స్పెషల్ డ్రైవ్ నిర్వహించి జిల్లా వ్యాప్తంగా వాహన తనిఖీలు చెయ్యడం జరిగింది. 930పి జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు అడ్డుకట్ట వెయ్యడానికి అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు ప్రవేశించకుండా నిరోధించ టానికి, నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు, సరైనపత్రాలు లేని వాహనాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవడానికి ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి, అక్రమ రవాణాను కట్టడి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించే ఉద్దేశంతో జిల్లా వ్యాప్తంగా ఆకస్మికంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వాహన తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు రోడ్డు భద్రత నియమాలను, వాహన చట్టా లను తప్పనిసరిగా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్లలో ప్రయా ణించే వారు సీట్ బెల్ట్ ధరించాలన్నారు.వాహన దారులు సంబంధిత ధ్రువపత్రాలను కలిగి ఉండా లన్నారు. సరైన ధ్రువీకరణ పత్రాలులేని వాహన దారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని,ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్లకు తల్లి తండ్రులు వాహనాలు ఇవ్వద్దని,పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని సూచించారు.వారికీ జరిమానాతో పాటు శాఖపరమైన చర్యలు తప్పవని ఎస్సై రాజేందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత





**టేకులపల్లి,జూన్23, ప్రజాజ్యోతి:** మాదక ద్రవ్యాల వినియోగంతో యువత జీవి తం నాశనమవుతుందని, వాటి బారీన పడవద్దని సీఐ తాటిపాముల సురేష్ యువతకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతీ ఒక్కరి బాధ్యత అని, ఇందుకు అందరూ కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం చాపకింద నీరులా విస్తరిస్తోందని, యువత, పిల్లలను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాలను సరఫరా చేస్తున్నారని విచారం వెలిబుచ్చారు.విద్యాశాఖలో మాదకద్రవ్యాలు సరఫరా, వినియోగంపై పోలీసులకు సమాచారం అందించాలని,ఇప్పటికే మాదకద్రవ్యాల సరఫరా, రవాణాపై పోలీస్‌శాఖ నిఘా ఉంచిందన్నారు. ఎవరైనా గంజాయి సేవిస్తున్నట్లు గానీ, సరఫరా చేస్తున్నారన్న సమాచారం ఉంటే డయల్ 112(100)కు కాల్‌చేయాలని కోరారు. మాదకద్రవ్యాల నివారణలో భాగంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో టేకులపల్లి ఎస్సై ఎ. రాజేందర్, కానిస్టేబుల్ నవీన్, ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగి ఉన్న ట్రాక్టర్ ను ఢీకొన్న బైక్





**టేకులపల్లి,జూన్23,ప్రజాజ్యోతి :** టేకులపల్లి నుంచి దుబ్బతండ వేళ్ళు రోడ్డులో ఎ. కాలని తండ వద్ద రోడ్డు పై ఆగి ఉన్న ట్రాక్టర్‌ను బైక్ ఢీకొన్న ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్లో డీజిల్ అయిపోయి రోడ్డు మీద ఆగి ఉన్న ట్రాక్టర్ను దుబ్బ తండా కు చెందిన గుగులోతు నాగేష్ తన టీఎస్26ఈ 4335 నెంబర్ గల బైక్ పై టేకులపల్లి వస్తుండగా ట్రాక్టర్ ను గమనించక ట్రక్కు వెనకాల ఈ కొట్టడం జరిగింది. అతనికి తీవ్ర గాయాలు కావడంతో, మెరుగైన వైద్యం కోసం ట్రాక్టర్ ఓనర్ కొత్తగూడెం తీసుకువెళ్లారు. బాధితుడికి దవడ బొక్క విరిగినట్టు స్థానికులు తెలిపారు.

## డ్రైవర్ కుటుంబానికి రూ.30వేల ఆర్థికసాయం



**భద్రాచలం, జూన్ 23(ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఉమ్మడి జిల్లా సభ్యులు తోట వెంకటేశ్వరరావు ఐటీడీఏ ఈఈ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ అకాలమరణం చెందారు. ఆయన పెద్దకర్మ నిమిత్తం భద్రాచలం డివిజన్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం తరఫున జిల్లా డ్రైవర్ల సంఘం కన్వీనర్ శ్రీనివాసరావు రూ.30వేలు కుటుంబసభ్యులకు ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం బాధ్యులు నాగరాజు, అమర్నాథ్ రావు , జాని, వెంకటరామిరెడ్డి, జాని, ఆదినారాయణ, చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పక్కా ఇందిరమ్మ ఇల్లు వెంటనే ఇవ్వాలి



**ఆళ్ళపల్లి.జూన్23. ప్రజజ్యోతి** మండలం గ్రామపంచాయితీ కార్యాలయం ముందు ధర్నాలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.అర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు , మాజీ ప్రభుత్వ విప్ & పినపాక మాజీ ఎమ్మెల్యేల రేగ కాంతారావు పిలుపు మేరకు మండలంలో పలు గ్రామాల్లో సోమవారం ఉదయం 11 గంటలకు అన్ని గ్రామ పంచాయితీ ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహించి గ్రామ కార్యదర్శులకు గ్రామ సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మండలంలో పలు గ్రామంలో ఇప్పటికీ ఇల్లు లేకుండా ఉన్నవారు ఉన్నారు వారిని గుర్తించిఇండ్లు అర్హత కలిగిన ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ పక్క ఇల్లు మంజూరు చేయాలి . సైడు కాలవలో చెత్తా చెదారం పిచ్చిమొక్కలు వెంటనే తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లించాలి మంచినీటి బావులు నీటి నిల్వ ఉన్నచోట తక్షణమే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలి.వీదిలైట్లు వెంటనే వేయించాలి. ఇండ్లలో చెత్తను ప్రతి రోజు సేకరించి డంపుయార్డుకు తరలించాలి.దోమల నివారణకు చర్యలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలి.పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న గ్రామాలలో పేరుకు పోయిన అనేక సమస్యలను స్పెషల్ ఆఫీసర్లను ఏర్పాటు చేసి పరిష్కరించాలని బి ఆర్ఎస్ మండల సభ్యులు డిమాండ్ చేసేరు. నేటి ప్రభుత్వం పాలనను గాలికి వదిలి అబద్ధాలతో మోసపూరిత వాగ్దానాలు ఇచ్చి ప్రజల జీవితాలతో ఆడుకుంటూ టైం పాస్ చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనగా గ్రామాలలో బిఆర్ఎస్ ధర్నాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలు మాజీ ఎంపీపీ కోంద్రు మంజు భార్గవి నాయకత్వంలో అనంతోగు పంచాయతీ ఇందిరమ్మ ఇళ్ల లో పేదవారు అయిన లబ్ధి దారులకు ఇళ్ల మంజూరి. గ్రామ సమస్యల పై ఎంపిడిఓ ని పంచాయతీ కార్యదర్శులను కలిసి వినతి పత్రం అందించండి జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కోంద్రు మంజు భార్గవి , బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి షేక్. బాబా , ఉపాధ్యక్షులు ఎండీ ఖయ్యూమ్, ఉపాధ్యకులు ఊకె భద్రం , బి.అర్.ఎస్ యూత్ కమిటీ అధ్యక్షులు ఆరిఫ్ , మండల సోషల్ మీడియా అధ్యక్షులు , ఆదాం, మండల పార్టీ ప్రచార కార్యదర్శి ప్రవీణ్ , సతీష వెంకన్న ,మధు రాము , అంజాద్ , శైల , నవీన్ , దౌహిద్ , రమేష్, అనంతోగు గ్రామ కార్యదర్శి జార భాస్కర్ , జార బుచన్న , పుసం నరసింహారావు , స్వర్ణ, నాగమణి , రమణ , తదితరులు పాల్గొన్నారు

## భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ



**భద్రాచలం కల్చరల్ , జూన్ 23 (ప్రజాజ్యోతి ):** భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలో మూలవరులకు హైదరాబాద్కు చెందిన భక్తులు రూ.30లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు.

## అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం

# అక్రమ రవాణా వ్యతిరేక అవగాహన వారోత్సవాలు





**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్23, ప్రజాజ్యోతి :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం , అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల లో భాగంగా ఈనెల20 నుండి 26 వరకు మిషన్ పరివర్తన , నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, లోకల్ బాడీస్ విద్యాచందన లు తెలిపారు, సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఐ డి ఓ సి కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు బానిస కారాదని, మాదకద్రవ్యాలు ఆరోగ్యాన్ని నశింప నశింపజేయడంతోపాటు అవి మీ సామర్థ్యాన్నికుంగ తీస్తాయని ,.మాదకద్రవ్యాల పై విద్యార్థులకు , యువకులకు జిల్లా నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టి పాఠశాలల్లో , కళాశాలలో మాదకద్రవ్యాలపై వాటి వినియోగం ప్రభావం దుష్ఫలితాలు విరివిగా ప్రచారం చేయాలని ,యువత మాదక ద్రవ్యాలకు లోనుకాకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు, మాదకద్రవ్యాలకు బానిసలైన వారికి జిల్లా నందు డ్రగ్ డి అడిక్షన్ సెంటర్ దక్షిత ఫౌండేషన్ ద్వారా భద్రాచలంలో ఏర్పాటు చేయబడిందని ఎవరైనా బాధితులు ఉన్నట్లయితే వారికి సూచనలు సలహాలు ,మందులు ఇచ్చి వారిని మత్తు నుండి దూరం చేయడానికి ప్రయత్నిస్తారన్నారు, జిల్లా నందు హాట్ స్పాట్ సెంటర్లను గుర్తించి అక్కడి నుండి మత్తు పదార్థాలు ఇతర ప్రాంతాలకు రవాణా కాకుండా చూసే బాధ్యత పోలీసులకు, ఎక్సైజ్ వారికి కాకుండా అరికట్టాల్సిన బాధ్యత పౌరులుగా ప్రతి ఒక్కరి పై ఉందని ఈ సందర్భంగా తెలియ జేశారు. బానిసలైన వారి వివరాలను టోల్ ఫ్రీ నెంబర్ 14446 కి సమాచారాన్ని అందిస్తే సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు . అనంతరం “మాదకద్రవ్యాల వినియోగం – ఆరోగ్యం పై ప్రభావాలు “పోస్టర్లను ఈ సందర్భంగా విడుదల చేశారు .ప్రతి పాఠశాల , కళాశాల నందు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని డ్రగ్ ఫ్రీ జిల్లాగా తయారు చేయడంలో ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని అధికారులందరూ ప్రతిజ్ఞ చేశారు, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెని నా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ అధికారులు మధు , దామోదర్ , జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి భాస్కర్ నాయక్ , జిల్లా విద్యా శాఖాధికారి వెంకటేశ్వర చారి , జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖాధికారి వెంకటేశ్వర్లు ,ఎస్సీ వెల్ఫేర్ అనసూయ , బీసీ వెల్ఫేర్ ఇందిరా మైనార్టీ వెల్ఫేర్ సంజీవరావు , ఎక్స్చేంజ్ పోలీస్ సిఐ కరంచంద్ , వరప్రసాద్ ,నరేష్, లైన్ డిపార్ట్మెంట్ అధికారులుపాల్గొన్నారు

## గిరిజన కుటుంబాలు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

- **కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి...మోట ప్రత్యేకాధికారి సుభాష్**

**ములకలపల్లి, జూన్ 23, ప్రజా జ్యోతి:** మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మినిస్టరీ ఆఫ్ ట్రైబల్ వెల్ఫేర్ (మోట) స్పెషల్ ఆఫీసర్ సుభాష్ అన్నారు. సోమవారం మండలంలోని మూకమామిడి గ్రామంలో అధికారులు నిర్వహించిన ధర్తీ ఆభజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన సదస్సులో స్థానిక అధికారులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని గిరిజన కుటుంబాలు మరియు గిరిజన రైతులు విద్యార్థినీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదలయ్యే సంక్షేమ పథకాలు పొందడానికి తప్పనిసరిగా వ్యక్తిగత గుర్తింపు కార్డులు అవసరమని, అందుకు ధర్తీ ఆభాజాన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష అభియాన్ యోజన కార్యక్రమంలో వివిధ రకాల గుర్తింపు కార్డులు అందించడానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామాలలో సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, గిరిజన కుటుంబంలోని ప్రతి ఒక్క సభ్యుడు తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకొని గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. కొండరేడ్ల గ్రామాలలో పి యం జన్మన్ పథకము ద్వారా వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందని, ముఖ్యంగా గిరిజన రైతుల కొరకు కరెంట్, బోరు, మోటార్లు మరియు నిరుద్యోగ యువతీ యువకులకు సబ్సిడీతో ఉపాధి పొందడానికి వివిధ పథకాలు అందిస్తున్నామని అలాగే కొండరెడ్ల గిరిజన గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని, తెలిపారు. అందరూ తప్పనిసరిగా వారికి ఇష్టమైన పథకాలను తీసుకొని జీవనోపాధి పెంపొందించుకోవాలని సూచించారు. గిరిజన విద్యార్థినీ విద్యార్థుల కొరకు ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలలు నెలకొల్పడం జరిగిందని తప్పనిసరిగా గిరిజనులు విద్యార్థులు అందరినీ ఈ ఎం ఆర్ ఎస్ పాఠశాలల్లో చేర్పించి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. అనంతరం ఈఎంఆర్ స్ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులు పాఠ్యాంశాలను విద్యార్థులకు వారికి అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నది లేనిది తెలుసుకొని పిల్లలను పాఠశాలల పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు,ఎస్ ఓ భాస్కరన్, ఎంపీడీవో రేవతి మరియు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించాలని కార్యదర్శికి వినతి



**ములకలపల్లి, జూన్ 23, ప్రజాజ్యోతి:** గ్రామపంచాయతీ లో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించాలని సోమవారం బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములకలపల్లి పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గ్రామ పంచాయతీ లో విధిలైట్లు వెలగటం లేదని, మంచినీటి సమస్య, పారిశుధ్య పనులు, డ్రైనేజీ వ్యవస్థ, అనేక సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడా స్పష్టం గా కనిపిస్తుందని అన్నారు. బీఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు ఆదేశాల మేరకు పంచాయితీ కార్యదర్శికి వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని తెలిపారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పుష్పాల సాయి, జైభీం నరసింహ, మురళి, శ్రీను, సొందు, మోట రవి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలు ఎండగట్టాలి :సీపీఎం నేతలు

**భద్రాచలం, జూన్23(ప్రజాజ్యోతి ):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్లు పిలుపునిచ్చారు. సోమవారం సీపీఎం భద్రాచలం పట్టణ రాజకీయ శిక్షణా తరగతుల్లో పాల్గొని వారు మాట్లాడారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజా క్షేత్రంలో ఎండగట్టాలని, కేంద్రంలో బీజేపీ సామాన్య ప్రజలపై భారం మోపుతూ కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో వైఫల్యం చెందుతుందని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాల కారణంగా ప్రజల జీవన ప్రమాణాలు పడిపోతున్నాయని, నిరుద్యోగం, పేదరికం అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయన్నారు. సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, ఎర్రంశెట్టి వెంకటరామారావు, సీతాలక్ష్మి ,లీలావతి, నాగరాజు, భూపేంద్ర, జీవనజ్యోతి, కుంజా శ్రీనివాస్, మాధవరావు, రమేష్, అజయ్కుమార్, కనకశ్రీ, శ్రీనివాసు పాల్గొన్నారు.